# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయిస్

బి.ఎస్.ఎన్.ఎల్. (రిజిష్టర్ నెం. 4906)

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్ - హైదరాబాద్.

సర్క్యులర్ నెం. 4/2024 తేది.27-03-2024

## రంజాన్, శ్రీ రామ నవమి, మహవీర్ జయంతి పండగల శుభాకాంక్షలతో.

**డియర్ కామ్రేడ్స్,**

ముందు సూచించినట్టుగానే 22-03-2024న 3వ వేజ్ రివిజన్ కమిటి సమావేశము జరిగింది. దీనికి ఒక ప్రత్యేకత యున్నది గ్రహించాలి. సమావేశములో ముందుగ మేనేజ్‌మెంట్ కొన్ని కఠినమైన సూచనలు చేసిందని తెలిసింది. దానికి కారణము తేది. 05-03-2024న సమావేశము జరిగిన తర్వాత కొందరులేని పోనివి వెబ్‌సైట్‌లలో వ్రాయడమే ముఖ్య కారణము. కావున అందరు జాగ్రత్తగా వ్యవహరించాలని మేనేజ్‌మెంట్ కోరింది. మినిట్స్‌లలో అన్ని తెలియచేసే వరకు వేచియుండాలని కూడా కోరినట్టుగా తెలిసింది.

ఇది సీక్రెట్ విషయం కాదు. ఉన్నది ఉన్నట్టగా వ్రాస్తే ఏ సమస్య లేదు. అందుకేకొన్ని వివరాలు తెలియచేస్తాను. కానీ దానిని బూతద్ధముతో చూడక రాద్ధంతము చేయవద్దని విజ్ఞప్తి. ముఖ్యాంశాలు (ఎ) 0%) ఫిట్‌మెంట్‌పై వివాదము ముగిసినట్లే. 5%, 15% కథలు చెప్పుట మానుకోవాలి. ఇంకా 0% ఫిట్‌మెంట్‌తో ఏవైనా సమస్యలు వచ్చినచో పరిశీలిస్తామని హామి ఇచ్చారు. సూచించిన విధంగా. స్కేల్3, స్కేల్ 4, స్కేల్ 5లలో ఇబ్బందులున్నాయని మన వారుప్రూఫ్‌లతో సహా చూపించారు. అదే విధంగా స్కేల్ 9 యొక్క మినిమమ్/ మాగ్జిమమ్ మరియు స్పాన్ యొక్క స్టేజెస్ పెంపు అవసరమని చెప్పాము. మరియు స్కేల్ 10లో ని స్టాగ్నేషన్ ఇబ్బందిని కూడా తెలియచేశాము. నాటి నన్నింటిని పరిశీలించి పైనల్ స్కేల్స్ తయారు చేసి ఏప్రిల్ 15 తర్వాత సమావేశము ఏర్పాటు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా పే లాస్ లేకుండా చర్యలుంటాయని చెప్పారు. 0% ఫిట్‌మెంట్ ఇచ్చిన తర్వాత 01-01-2017 లో నున్న వేజ్‌ల కన్నా కొంత ఎక్కువగా లభించగలదని కూడా తెలియజేశారు. ఇది నోషనల్ ఫిక్సేషన్ మాత్రమేనని డేట్ ఆఫ్ ఎఫెక్ట్‌పై వారి అభిప్రాయాన్ని చెప్పినట్లు తెలిసింది. అలవెన్సుల గూర్చి మాట్లాడినప్పుడు ట్రాన్స్‌పోర్టు అలవెన్స్‌లపై మొగ్గు చూపినట్లుగా తెలిసింది. కావున మీరందరికి మరొక సారి విజ్ఞప్తి. నేను చెప్పినట్టుగా వ్రాసిన వివరాలు మినిట్స్ వచ్చిన తర్వాత అర్థమవుతుంది. అంత వరకు ఓపికగా వుండాలని మరోసారి కోరుచున్నాము. చివరికి చేరుకుంటున్న సమయంలో ఓపిక చాలా అవసరం. అడ్డమైన, పనికిరానివి చదివి, వ్రాసి పాడు చేసుకుంటే మనకే నష్టం, నష్టాలు కొద్దో గొప్పగా వుంటాయి. వాటిని తరువాత జరిగే వేజ్ రివిజనలో సవరించుకుందాం. లేనిచో అసలుకే మోసం జాగ్రత్త కామ్రేడ్స్.

2) తేది. 17-03-2024న తెలంగాణ వర్కింగ్ ఉమెన్స్ కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశములు (ఎన్.ఎఫ్.టి.బి.ఎస్.ఎన్.ఎల్) సర్కిల్ యూనియన్ ఆఫీస్ ఆవరణలో కా॥ బి. సునిత సీనియర్ అకౌంటెంట్ గారి అధ్యక్షతన జరిగినది. అదిలాబాద్, సంగారెడ్డి, హైదరాబాద్, మరియు సర్కిల్ ఆఫీసుల నుండి సుమారు 35 మంది మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. సర్కిల్ కార్యదర్శిగారు కూడా పాల్గొన్నారు. మొదట ఎఫ్.ఎఫ్.టి.ఇ. జండాను కా॥ బి. సునిత చైర్మన్, మరియు కా॥ బి. సునిత కన్వీనర్లు గార్లు ఆవిష్కరించారు. తర్వాత కా॥ ఒ.పి.జి. గారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

కా॥ గీత కో ఆర్డినేటర్ (సర్కిల్ ఆఫీస్) గారు అందరినీ సమావేశానికి ఆహ్వానించి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భముగా ఈ సమావేశాన్ని ఏర్పర్చామని చెప్పారు. ఆ తరువాత కా॥ బి. సునిత కన్వీనర్ గారు మహిళా ఉద్యోగులపై జరుగుచున్న దాడుల సందర్భాలను అన్నింటిని వివరించారు. ముఖ్యంగా డ్యూటీల విషయంలో వివక్ష చూపుతూ మహిళా ఉద్యోగులను చిన్నచూపు చూచుట సరికాదని చెప్పారు. ఇక నుండి ప్రతి 6 నెలలకు ఒక సారి సమావేశాలను నిర్వహిస్తామని చెప్పారు. ఆ తరువాత సర్కిల్ కార్యదర్శి గారు మాట్లాడుతూ 3 వేజ్ రివిజన్ పై ఉన్న పరిస్థితిని వివరించారు. అదే విధంగా అధిలాబాద్‌లోని మహిళా ఆర్.ఎం.ల ట్రాన్స్‌ఫర్లు తొందరలో పరిష్కరింపచేస్తామని, సర్కిల్ ఆఫీసులో ఒక మహిళా ఉద్యోగినిపై అటెండెన్స్ పేరుతో మనస్థాపానికి కారకులైన వారిపై మేనేజ్‌మెంట్ చర్యలు గైకొనక పోవడం విచారకరమని తెలియజేస్తూ, దానిపై తగిన సమయంలో ఆందోలన చేపట్టగలమని చెప్పారు. కా॥ పద్మారాణి కో-ఆర్డినేటర్ గారు మాట్లాడుతూ

అటెండెన్స్‌పై తాను ఏమీ తప్పు చేయలేదని కావాలని నాపై కక్ష చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సుమారు 1.45 ని॥లకు శ్రీమతి అనిల కిరణ్ పి.జి.ఎం.(సి.ఎఫ్.ఎ) గారు ముఖ్య అతిధిగా వచ్చి అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేశారు. వారు కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ తాను ఒక మహిళగా సాధించిన విజయాలు వివరంగా చెప్పారు. అందుకే మీరందరు ధైర్యంగా వుండాలని తెలియజేశారు. ముఖ్యంగా వారు ఒక పి.జి.ఎం. అని మరిచి అందరితో ఉల్లాసంగా వున్నారు. వారికి ధన్యవాదములు. కోఆర్డినేషన్ కమిటీ, వారికి బొకే మరియు శాలువతో సత్కరించారు. కా॥ గీత గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

3) **సర్కిల్ కార్యవర్గ సమావేశము** తేది. 18-03-2024న సర్కిల్ యూనియన్ ఆవరణలో కా॥ వి.కె. ముత్తు, కా॥ రంగనాయకులు, కా॥ ఎ. సత్యనారాయణ గార్ల సంయుక్త అధ్యక్షతన సమావేశము ప్రారంభమైనది. మొదట అందరు కా॥ ఒ.పి. గుప్తా గారికి నివాళులు అర్పించారు. ఆ తరువాత ఈ మధ్య చనిపోయిన కామ్రేడ్లకు గౌరవ సూచనగా 2 ని॥లు మౌనం పాటించారు. మన సర్కిల్ అధ్యక్షులైన కా॥ బి. సునితా గారు అత్యవసరంగా హెచ్.టి.డి. సొసైటీ మీటింగుకు వెళ్ళాల్సి వచ్చింది. వారు మధ్యాహ్నం నుండి ఈ సమావేశాన్ని నడిపించారు. అంత వరకు కా॥ వి.కె. ముత్తు గారు సమావేశాన్ని నడిపించారు. నల్గొండ, నిజామాబాద్ జిల్లాలను మినహాయించి, అన్ని జిల్లాల కార్యదర్శులు మరియు ఎక్కువ మంది సర్కిల్ కార్యవర్గ సభ్యులు సభకు హాజరైనారు. ఎజెండాలో వున్న అంశములపై సర్కిల్ కార్యదర్శి గారు సుదీర్ఘమైన వివరణ ఇచ్చారు. మరియు తేది.05-03-2024న జరిగిన 3వ వేజ్ రివిజన్ లోని సమస్యలపై కూడా వివరంగా తెలియజేశారు. ఆ తరువాత టెలికం హౌస్ పై ఉన్న పరిస్థితిని కూడా వివరించారు. ఆ తరువాత సభలో పాల్గొన్న జిల్లా కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులు అన్ని విషయాలపై తమ అభిప్రాయాలు తెలియజేశారు.

అందరు లేవనెత్తిన ప్రశ్నలకు సర్కిల్ కార్యదర్శి గారు సమాధానమిస్తూ... టెలికం హౌస్‌పై కూడా అందరి అభిప్రాయములు / సలహాలు విని నలుగురు సభ్యులతో ఒక కమిటీని వేశారు. ఆ కమిటీకి సర్కిల్ కార్యదర్శి కన్వీనరుగా వుంటారు. కా॥ వి.కె. ముత్తు డి.ఎస్. హైదరాబాద్, కా॥ జి. కృష్ణారెడ్డి ఎ.సి.ఎస్, కా॥ టి. దుర్గారావు డి.ఎస్. ఖమ్మం, కా॥ ధనుంజయ రావు, డి.ఎస్. సంగారెడ్డి గార్లు కమిటీ సభ్యులుగా వుండి టెలికం హౌస్‌పై చర్చించి దానిపై తీసుకోవలసిన చర్యల గురించి ఒక నిర్ణయాన్ని తెలియజేస్తారు. మన సర్కిల్ కాన్ఫరెన్స్ ఆగస్టు /సెప్టెంబర్ నెలలో జి.ఎస్. గారు ఇచ్చిన తేదీలో ఖమ్మంలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

సర్కిల్ అధ్యక్షులు మాట్లాడుతూ మన మెంబర్ షిప్‌ను తగ్గించడానికి కొందరు పనిగట్టుకొని ప్రయారం చేస్తున్నారని దాని త్రిప్పి కొట్టాలని అందరినీ కోరారు.

భోజన విరామం కన్నా ముందు సర్కిల్ యూనియన్ కా॥ సుధాకర్ ఎ.సి.ఎస్. గారిని శాలువతో సత్కరించారు. వారు మార్చి 31న పదవీ విరమణ పొందనున్నారు. ఆ తరువాత సర్కిల్ యూనియన్ మరియు బి. గీత డి.ఎస్. సర్కిల్ ఆఫీసు గారు కా॥ బి. సునితా గారిని శాలువతో సత్కరించారు. ఎందుకనగా ఆ రోజే వారు హెచ్.టి.డి. సొసైటీకి కూడా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కా॥ వేణు గోపాల కృష్ణ సి.ఒ.ఎస్., కా॥ టి. దుర్గారావు డి.ఎస్. ఖమ్మం, మరియు కా॥ బి. సునితా గార్లు సమావేశం సజావుగా జరుపుటకు సహకరించారు. వారికి ధన్యవాదములు, సర్కిల్ కార్యదర్శి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

4) ఏప్రిల్ 3,4,5 తేదీలలో జరపదలచిన బ్యాడ్జ్ వేరింగ్ ప్రోగ్రామ్ వాయిదా పడింది గుర్తించగలరు.

భవదీయుడు

(ఎ. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి